సాక్షి
విశాఖపట్నం
మంగళవారం : 9 : మే : 2023



కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
పద్మనాభం, భీమిలి మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జేసీ విశ్వనాథన్ ఆదేశించారు. 8లో



నర్సింగ్ వ్యవస్థ కీలకం
వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థ ఎంతో కీలకమని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ అన్నారు. 8లో



ఎల్ఐసీ ఏవోఐ మహాసభలు
ఎల్ఐసీ ఏవోఐ(ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా) విశాఖలో అఖిల భారత మహాసభలు నిర్వహించనుంది. 8లో

న్యూస్‌రీల్

రెడ్‌క్రాస్ పురస్కారం కలెక్టర్ స్వీకరణ



గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంటున్న కలెక్టర్ డా.మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం : రక్తదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినందుకు గాను విశాఖ జిల్లాకు లభించిన రెడ్‌క్రాస్ పురస్కారాన్ని కలెక్టర్ డా.మల్లికార్జున సోమవారం అందుకున్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం, పర్యావరణ విషయంలో అద్భుత సేవలందించిన జిల్లాలను గవర్నర్ ప్రశంసించారు. జిల్లాకు వచ్చిన అవార్డు, బంగారు పతకాన్ని కలెక్టర్ డా.మల్లికార్జున స్వీకరించారు. భవిష్యత్తులో సేవల్ని మరింత విస్తరింపజేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం



మాజీ ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న వేణుగోపాల్

బీచ్‌రోడ్డు: భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సోమవారం నగరానికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా సిరిపురంలోని పోర్టు గెస్ట్‌హౌస్ వెళ్లారు. రాత్రి అక్కడే బస చేశారు. ఆయనకు పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం నగరంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

అప్పన్నను దర్శించుకున్న పోర్టు చైర్మన్ అంగముత్తు



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న పోర్టు ట్రస్ట్ చైర్మన్ అంగముత్తు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని సోమవారం విశాఖ పోర్టు ట్రస్ట్ కొత్త చైర్మన్ యం.అంగముత్తు దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని అధికారులు అందజేశారు.

కేజీహెచ్‌కు ఏడు మానికిన్స్ మంజూరు



ఎనస్థీషియా విభాగానికి అందజేసిన మానికిన్స్

మహారాణిపేట: సీపీఆర్ శిక్షణకు అవసరమైన ఏడు మానికిన్స్‌ను ప్రభుత్వం కేజీహెచ్‌కు మంజూరు చేసింది. సోమవారం వీటిని ఎనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ ఎ.పద్మజకు సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ జగదీష్‌కుమార్, ఏఆర్ఎంవో డాక్టర్ అరుణాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ రవి పాల్గొన్నారు.

12న ఉపాధి స్పెషల్ డ్రైవ్

మహారాణిపేట: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ, ఉపాధి కోసం ఈ నెల 12న విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(నరవ)లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. హెచ్‌సీఎల్‌లో ఉద్యోగావకాశం కల్పించనున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జేసీ కె.ఎస్.విశ్వనాథన్ పోస్టర్ ఆవిష్కరించారు. వివరాల కోసం 9959377669, 9848438254 నంబర్లలో సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చైతన్య తెలిపారు.

పెనుమత్స రచ్చ!

- ఆది నుంచీ విష్ణుకుమార్‌రాజుది అదే వైఖరి
- పొంతన లేని ప్రకటనలతో తరచూ దుమారం
- ఏడాదిగా టీడీపీకి చేరువయ్యే ప్రయత్నం
- తాజాగా ఓ టీవీ చానల్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు
- దీనిపై సీరియస్‌గా స్పందించిన బీజేపీ అధిష్టానం
- షోకాజ్ నోటీస్ జారీతో పార్టీలో కలకలం



సాక్షి, విశాఖపట్నం: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్‌రాజు.. పొంతన లేని వ్యాఖ్యలతో ఇటు సొంత పార్టీలోనూ, అటు ఇతర పార్టీల్లోనూ తరచూ నానుతూ ఉంటారు. ఎప్పుడు ఎవరిని పొగడుతారో? ఎప్పుడు ఎవరిని విమర్శిస్తారో? ఆయనకే తెలియదన్న పేరు గడించారు. వివాదాస్పద ప్రకటనలతో పార్టీలోనూ గందరగోళం సృష్టిస్తుంటారు. ఇటీవల ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇప్పుడు మరోసారి వార్తల్లోకి ఎక్కారు. అంతేకాదు సాక్షాత్తూ సొంత పార్టీ అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు. ఆ ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ విషయంలో బీజేపీ చేసిన పొరపాట్లు సరి చేసుకుంటుందని భావిస్తున్నాను అనడం, ఏపీలో జరిగే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేమని ప్రధాని మోదీ చెప్పినట్లు పేర్కొనడం వంటివి అధిష్టానం సీరియస్ అవడానికి కారణమయ్యాయి. దీంతో ఆయనకు రాష్ట్ర పార్టీ నుంచి షోకాజ్ నోటీసు జారీ అయింది. ఎందుకు మీపై చర్యలు తీసుకోరాదో చెప్పాలంటూ ఆ నోటీసులో పేర్కొంది. ఇది పార్టీలో తీవ్ర కలకలాన్ని రేపింది.

ఆ కుతూహలం వల్లే..? : ఇప్పటికే విష్ణుకుమార్‌రాజు టీడీపీకి అనుకూలంగా ఉన్నారన్న ప్రచారం చాన్నాళ్లుగా ఉంది. టీడీపీకి చేరువ కావడం ద్వారా ఆ పార్టీ తరఫున వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానానికి పోటీ చేయాలన్న కుతూహలం ఆయనకు ఎప్పట్నుంచో ఉందని బీజేపీలోనే పలువురు చర్చించుకుంటున్నారు. అదే ఉద్దేశంతో బీజేపీ, టీడీపీ, జనసేనలు కలిసి పోటీ చేయాలన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేయడం కూడా పార్టీ అధిష్టానం దృష్టిలో ఉందని చెబుతున్నారు. బీజేపీ, టీడీపీ, జనసేనలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ వ్యతిరేకమున్న విషయం తెలిసి కూడా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుని వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విష్ణుకుమార్‌రాజు అలాంటి వ్యాఖ్యలు చేయడం కూడా అధిష్టానానికి రుచించలేదని అంటున్నారు.

షోకాజ్ నోటీసు జారీ : ఒకపక్క పార్టీ వైఖరికి భిన్నంగా మాట్లాడుతుండడం, టీడీపీ అధినేత చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తడం, మరోపక్క తాజాగా టీవీ ఇంటర్వ్యూలో పార్టీని ఇరకాటంలో పెట్టేలా వ్యాఖ్యలు చేయడం వెరసి అధిష్టానం ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసిందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. తనకు జారీ చేసిన షోకాజ్ నోటీస్‌పై విష్ణుకుమార్‌రాజు సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. టీవీ ఇంటర్వ్యూలో తాను చేసిన వ్యాఖ్యలు ఇప్పటి పరిస్థితులకనుగుణంగా చేసినవి కావని, 2019 ఎన్నికలకు ముందు మోదీ చేసినవని అందులో పేర్కొన్నట్టు సమాచారం. దీనిపై అధిష్టానం ఎలా స్పందిస్తుందోనని ఇతర పార్టీల నాయకులకంటే సొంత బీజేపీ నాయకులే ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారు.

పార్టీ నేతల్లోనూ అసంతృప్తే..

విష్ణుకుమార్‌రాజు వైఖరిపై బీజేపీలోని కొంతమంది ముఖ్య నాయకులు సైతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇలాంటి వారంతా ఇప్పుడు ఆయనకు షోకాజ్ నోటీస్ ఇవ్వడంపై లోలోన సంతోషిస్తున్నారు. గతంలో పార్టీని బ్లాక్‌మెయిల్ చేసే ధోరణిలో తనకు టీడీపీ, మరికొన్ని పార్టీల నుంచి ఆహ్వానాలు వస్తున్నాయని, ఏ పార్టీలోకి వెళ్లాలో తేల్చుకోలేకపోతున్నానంటూ ప్రకటనలు చేశారని గుర్తు చేస్తున్నారు. పార్టీలో కీలక పదవిలో ఉంటూ ఇలా తరచూ బహిరంగంగానే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న విష్ణుకుమార్‌రాజుపై తాజా టీవీ ఛానల్ ఇంటర్వ్యూ వ్యాఖ్యల నేపథ్యంలోనైనా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు. విష్ణుకుమార్‌రాజుపై చర్యలుంటాయా? షోకాజ్‌తోనే సరిపెడతారా? అన్నది వేచి చూడాలి.

11న ముఖ్యమంత్రి జగన్ రాక

వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం



బీచ్‌రోడ్డు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 11న **విశాఖ నగరానికి రాను**న్నారు. ఆ రోజు **మధ్యాహ్నం 2** గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి 2.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో 3.20కు విశాఖ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడ హెలికాప్టర్‌లో 3.50 గంటలకు పీఎం పాలెం వైఎస్సార్ స్టేడియానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని అవిష్కరిస్తారు. స్థానిక నాయకులను కలిసి, కాసేపు మాట్లాడనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు తిరిగి రోడ్డు మార్గంలో ఆరిలోవ అపోలో ఆస్పత్రికి చేరుకుని, అపోలో కేన్సర్ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించాక, 5.35 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డు చేరుకుంటారు. అక్కడ వీఎంఆర్డీఏ అభివృద్ధి చేసిన సీ హారియర్ యుద్ధవిమాన మ్యూజియంను ప్రారంభిస్తారు. దీంతోపాటు అక్కడి నుంచే రామ్‌నగర్‌లోని వీఎంఆర్డీఏ కాంప్లెక్స్, ఎంవీపీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ప్రారంభించనున్నారు. అనంతరం ఎండాడలోని కాపు భవనం, భీమిలిలోని ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడి నుంచి 6.15 గంటలకు బయలుదేరి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొంటారు. అనంతరం రాత్రి 7 గంటలకు తిరుగు ప్రయాణమై, విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం బయల్దేరతారు. రాత్రి 8:20కి తాడేపల్లిలోని తన నివాసానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేరుకోనున్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవీ శేషమ్మ



విశాఖ–లీగల్ : పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ తెలిపారు. సోమవారం స్థానిక న్యాయ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు ఈ నెల 13(శనివారం)న అన్ని జిల్లా కోర్టుల సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాల్సిందిగా కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని సివిల్, మోటార్ యాక్సిడెంట్, చట్టపరంగా రాజీ పడదగ్గ క్రిమినల్, ప్రీ లిటిగేషన్(చెక్కు బౌన్స్, బీఎస్ఎన్ఎల్) తదితర కేసుల్లో రాజీ పడేందుకు అవకాశం ఉందన్నారు. రాజీయే రాజమార్గం కనుక, ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ వివాదాలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

పకడ్బందీగా పాలిసెట్

టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నాగరాణి

మురళీనగర్(విశాఖ ఉత్తర): పాలిటెక్నిక్ విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెరిగిందని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి అన్నారు. పాలిసెట్ నిర్వహణకు సంబంధించి పాలిటెక్నిక్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, జిల్లాల కోఆర్డినేటర్లు, జిల్లా పరిశీలకులతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈసారి పాలిసెట్ పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె ఆదేశించారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది పాలిసెట్ దరఖాస్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగినట్టు చెప్పారు. 2020లో 88,484మంది, 2021లో 74,884మంది, 2022లో 1,37,371మంది దరఖాస్తు చేయగా 2023లో (ఈ ఏడాది) 1,59,144మంది దరఖాస్తు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ విద్యార్థుల ఉద్యోగాల కల్పనకు టెక్నికల్ ఎడ్యుకేషన్ తీసుకుంటున్న చర్యలు ఉత్తమ ఫలితాలు ఇచ్చాయన్నారు. ఈసారి రాష్ట్రంలో 61కోఆర్డినేటింగ్ కేంద్రాల పరిధిలో 499పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 62,715మంది బాలికలు, 96,429మంది బాలురు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. వీరిలో బీసీలు 92,429, ఎస్సీలు 26,698, ఎస్టీలు 9,113, ఇతరులు 30,376మంది ఉన్నారని తెలిపారు. పరీక్ష 120మార్కులకు ఉంటుందని, గణితం 50మార్కులు, ఫిజిక్స్ 40మార్కులు, కెమిస్ట్రీ 30మార్కులు ఉంటుందని చెప్పారు. బీసీ/ఓసీ విద్యార్థులకు 30మార్కులు అర్హతా మార్కులుగా నిర్ణయించామని ఎస్సీ/ఎస్టీలకు క్వాలిఫైయింగ్ మార్కులు ఉండవని తెలిపారు.

ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో ఈ నెల 10న నిర్వహించనున్న పాలిసెట్–2023కు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్, కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.డి.వి. నరసింహరావు తెలిపారు. విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన 29పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించినట్టు చెప్పారు. నగరంలో 11,798మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, బాలురు 7,125 మంది, బాలికలు 4673మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు.

పరిశీలకులు వీరే

విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షకు పరిశీలకులను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి నియమించారు. విజయనగరం జిల్లా పరిశీలకుడిగా కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగు కాలేజీ (గైస్) ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా పరిశీలకుడిగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ ఎం.ఎ.వి. రామకృష్ణను నియమించారు.

సీ.. వాహ్‌రియర్!

యుద్ధ విమానంలో విహరించే అనుభూతి వర్ణనాతీతం. ఆ అవకాశం దేశాధినేతలకే లభ్యం. అదే అనుభూతి పర్యాటకులకూ అందుబాటులోకి రానుంది. అయితే గగనతలంలో కాదు సుమా..! నిజంగా ఆకాశ మార్గంలోనే విహరిస్తున్నాం.. అనే సంభ్రమాశ్చర్యాలకు గురిచేసేలా.. వేలాడదీసిన సీ హారియర్ యుద్ధ విమానం పర్యాటకుల్ని మరో లోకానికి తీసుకెళ్లనుంది. ఈ నెల 11న సీఎం చేతుల మీదుగా దీన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన లక్ష్యా మిసైల్ నమూనా

- తూర్పు తీరానికి మరో ఆభరణం.. సీ హారియర్ మ్యూజియం
- రూ.7.50 కోట్లతో యుద్ధ విమాన మ్యూజియం పనులు పూర్తి
- సీఎం జగన్ చేతుల మీదుగా 11న ప్రారంభం



సీహారియర్ మ్యూజియం



మ్యూజియంలో సీహారియర్ యుద్ధ విమానం

దొండపర్తి(విశాఖ దక్షిణ) : సుందర సాగరతీరంతో పర్యాటకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తున్న విశాఖ సిగలో మరో మణిహారం చేరనుంది. యుద్ధ సమయంలో గగనతలాన్ని గడగడలాడిస్తూ.. గాల్లో దూసుకుపోయిన సీ హారియర్ యుద్ధ విమానం మ్యూజియంగా సందర్శకుల్ని కనువిందు చేయనుంది. విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సరికొత్త ప్రణాళికలతో వీఎంఆర్‌డీఏ సిద్ధమవుతోంది. ప్రధానంగా బీచ్ రోడ్డులో మరిన్ని హంగుల్ని చేర్చుతోంది. అందులో భాగంగానే నౌకాదళంలో 32 ఏళ్ల పాటు సేవలందించి నిష్క్రమించిన సీ హారియర్ యుద్ధ విమానం.. మ్యూజియంగా మారి ప్రారంభానికి సిద్ధమైంది.

సీ హారియర్ విశిష్టత

1983లో బ్రిటిష్ ఏరోస్పేస్ నుంచి కొనుగోలు చేసిన ఈ సీ హారియర్ యుద్ధ విమానం నౌకాదళ ఏవియేషన్ విభాగంలో చేరింది. గోవాలోని ఐఎన్ఎస్ హంస యుద్ధ నౌకపై 32 ఏళ్ల పాటు దేశానికి సేవలందించింది. 2016లో సేవల నుంచి నిష్క్రమించింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో వీఎంఆర్‌డీఏ ఈ యుద్ధ విమానాన్ని సాగరతీరంలో మ్యూజియంగా తీర్చిదిద్దుతోంది. విశాఖ సాగరతీరానికి అదనపు ఆభరణంలా ఇప్పుడు సీ హారియర్ యుద్ధ విమానం అందుబాటులోకి రానుంది.

రూ.7.5 కోట్లతో మ్యూజియం

బీచ్ రోడ్డు రాజీవ్ స్మృతి భవన్‌లో రూ.7.5 కోట్లతో సీ హారియర్ యుద్ధ విమాన మ్యూజియం పనులను వీఎంఆర్‌డీఏ చేపట్టింది. హైడ్రాలిక్ క్రేన్ సహాయంతో జీ ప్లస్ టూ బిల్డింగ్‌లో సీ హారియర్‌ని వేలాడదీశారు. దీని విశిష్టతతో పాటు పర్యాటకులకు నిజమైన యుద్ధ విమానంలో ప్రయాణించే అనుభూతి కలిగేలా ఈ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నారు. ఇందులో సిమ్యులేటర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. అలాగే నావికాదళానికి, ఎయిర్‌క్రాఫ్ట్‌కు సంబంధించి విశేషాలతో కూడిన చిత్రాలను కూడా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే సాగరతీరంలో టీయూ–142 ఎయిర్‌క్రాఫ్ట్ సందర్శకులను ఎంతగానో అలరిస్తోంది. కురుసుర జలాంతర్గామి సందర్శకుల మనసు దోచుకుంటోంది. మరికొద్ది రోజుల్లోనే ఈ సీ హారియర్ మ్యూజియం కూడా అదనపు ఆకర్షణగా నిలవనుంది.

గోవా నుంచి ట్రైనింగ్ సిమ్యులేటర్

సీ హారియర్ మ్యూజియంలో వివిధ రకాల యుద్ధ విమానాల గురించి తెలుసుకునేలా సమగ్ర సమాచారంతో ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. వీటికి తోడుగా.. ఇంటిగ్రేటెడ్ మ్యూజియంలో విభిన్న హంగులు.. కొత్త అనుభూతిని అందివ్వనున్నాయి. సీ హారియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ని నడిపేందుకు ముందుగా శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణని నేరుగా ఎయిర్‌క్రాఫ్ట్‌లో కాకుండా దాని సిమ్యులేటర్ ద్వారా ఇవ్వనున్నారు. గోవాలోని ఐఎన్ఎస్ హంసా నేవల్‌బేస్‌లో ఉన్న ట్రైనింగ్ సిమ్యులేటర్‌ని విశాఖకు తీసుకొచ్చారు. కొచ్చి నేవల్ స్టేషన్‌లో ఉన్న విడిభాగాల్ని కూడా రప్పించారు. ఇవి ఈ మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.



శత్రు స్థావరాలపై దాడులు చేసే బాంబులు

సీఎంతో ప్రారంభోత్సవం



సీ హారియర్ మ్యూజియం పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా దీన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మ్యూజియం పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మ్యూజియంని సందర్శించడంతో పాటు, ఆ జ్ఞాపకాలు సందర్శకులకు గుర్తుండిపోయేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

– డాక్టర్ ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్, వీఎంఆర్‌డీఏ ఇన్‌చార్జ్ కమిషనర్

ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడి అవయవదానం



కృపావరం (ఫైల్)

ఉక్కునగరం : తీరని దుఃఖంలోనూ ఆ కుటుంబం ఆదర్శంగా నిలిచింది. తమ గుండె కోతను పక్కనబెట్టి మరీ, అవయవ దానానికి ముందుకొచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో గాజువాక సీతారామనగర్‌కు చెందిన కాంట్రాక్టు కార్మికుడు కె.కృపావరం (50) తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన సోమవారం బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు ధృవీకరించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులను, కొంత మంది అవయవ దానం చేయాలని కోరారు. దీనిపై ఆలోచించుకున్న కృపావరం భార్య శాంతిరాణి, కుటుంబీకులు అతని లివర్, కిడ్నీలు, ఊపిరితిత్తులు, గుండెను దానం చేసేందుకు అంగీకరించారు. ఈ మేరకు ఆమె జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులకు అంగీకారపత్రం అందించారు. కేజీహెచ్ వైద్యుల పర్యవేక్షణలో అవయవదానం ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. తమ ఇంటి పెద్ద మరణించినా, మరి కొందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిద్ధపడిన ఆ కుటుంబాన్ని పలువురు అభినందించారు.

అర్జీదారులతో నేరుగా మాట్లాడతా..

- వినతులు పరిష్కరించకుంటే చర్యలు తప్పవు
- మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న నగర మేయర్ వెంకటకుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: అర్జీదారులతో తానే నేరుగా మాట్లాడతానని.. డయల్ యువర్ మేయర్, స్పందనకు వచ్చిన అర్జీలను పరిష్కరించకున్నా.. పరిష్కరించినట్టు చూపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధికారులను హెచ్చరించారు. డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. అర్జీలపై అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో కమిషనర్ సాయికాంత్ వర్మతో కలిసి పాల్గొన్నారు. డయల్ యువర్ మేయర్‌కు 16 ఫిర్యాదులు వచ్చాయి. ఇంజనీరింగ్ విభాగానికి 4, టౌన్‌ప్లానింగ్‌కు 2, డీసీ(రెవెన్యూ)కు 3, పబ్లిక్ హెల్త్‌కు 2, యూసీడీకి 4, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్‌కు ఒక ఫిర్యాదు వచ్చింది. స్పందన కార్యక్రమానికి 95 ఫిర్యాదులు వచ్చాయి. జోన్–2కు 15, జోన్–3కి 12, జోన్–4కి 12, జోన్–5కి 6, జోన్–6కి 12, జోన్–8కి తొమ్మిది, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి 29 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, డీసీ(రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి.నల్లనయ్య, ఎస్ఏ అండ్ ఏఓ మల్లికాంబ, డీపీఓ చంద్రిక, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సీహెచ్ కృపావాసం, పీఓ(యూసీడీ) సూర్యకళ, డీసీపీలు, ఏసీపీలు, పర్యవేక్షక ఇంజనీర్లు, యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 67 ఫిర్యాదులు



ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న సీపీ త్రివిక్రమ్ వర్మ

దొండపర్తి: స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ్‌వర్మ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 67 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏసీపీలు, అన్ని పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

- అధికారులు వినతులపై శ్రద్ధ చూపాలి
- జేసీ విశ్వనాథన్ ఆదేశాలు
- స్పందనలో 173 అర్జీల స్వీకరణ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

సాక్షి, విశాఖపట్నం : ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుందని.. అధికారులంతా దీనిపై దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ఆయా విభాగాధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని.. తిరస్కరించే స్థాయిలో ఉంటే దానికి సరైన కారణాలు తెలపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పునఃసమీక్ష చేసి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జేసీ విశ్వనాథన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి అర్జీలు స్వీకరించారు. మొత్తం 173 విజ్ఞప్తులు అందగా.. ఇందులో రెవెన్యూ విభాగానికి సంబంధించి 45, జీవీఎంసీ 53, పోలీస్ 15, ఇతర విభాగాలకు సంబంధించి మొత్తం 60 వినతులు ఉన్నాయి. ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, ఎస్డీసీలు రామ్మోహన్, పద్మలత, జ్యోతిమాధవి, జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ ఉద్యోగాల మెరిట్ జాబితా విడుదల

మహారాణిపేట: దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకాల ప్రొవిజినల్ మెరిట్ జాబితాను అధికారులు విడుదల చేశారు. పలు బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితాను జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచినట్టు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకురాలు జె.మాధవి ఓ ప్రకటనలో తెలిపారు. https @//visakhapatnam.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉద్యోగ తరగతి,అంగ వైకల్యం ప్రకారం జాబితాను అప్‌లోడ్ చేసినట్టు చెప్పారు. వీటిపై అభ్యంతరాలను ఈనెల 22వ తేదీలోగా రాత పూర్వకంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో తెలియజేయాలని పేర్కొన్నారు. గడువు తేదీ దాటిన తర్వాత వచ్చే,స హేతుకం కాని అభ్యంతరాలపై ఎటువంటి చర్య తీసుకోవడం జరగదన్నారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన ఎంపిక విషయంలో ఎటువంటి గ్యారంటీ లేదన్న విషయాన్ని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. అన్ని అర్హతలను పరిశీలించిన తర్వాత నియమ నిబంధనల ప్రకారం ఖాళీల మేరకు తుది ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని మాధవి పేర్కొన్నారు.

విశాఖ నార్త్ ఏసీపీగా శివరామిరెడ్డి

పీఎం పాలెం(భీమిలి): మహా విశాఖ నార్త్ సబ్ డివిజన్ ఏసీపీగా పని చేస్తున్న సీహెచ్.శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో కాశీబుగ్గ డీఎస్పీగా పని చేస్తున్న ఎం.శివరామిరెడ్డి బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.


నూతన ఏసీపీ శివరామిరెడ్డి

REQUEST FOR PROPOSAL FOR FRANCHISEE RIGHTS FOR A TEAM IN APL - 2023 T20 TOURNAMENT

The Governing Council of the Andhra Premier League (APL) invites propasals to acquire the right to own and operate 1 (one) new team proposed to be introduced to take part in the Andhra Premier League (APL) – 2023 season, through a tender process.

The detailed terms and conditions governing the submission and evaluation of proposals including eligibility requirements, etc. are contained in the Request for the Proposal ("RFP") which will be made available on receipt of payment of non-refundable fee of INR Rs. 10,000/- plus GST of Rs 1800/-.

The RFP will be available from **9th May to 12th May 2023** during the working Hours from **10am to 1:30 pm** and from **3:00 pm to 5:00 pm** on every day.

The last date of submission of propasals is **4:00 pm on 12th May 2023.**

The applications can be collected offline at Andhra Cricket Association, Administrative Office, Dr. YSR ACA- VDCA Cricket Stadium.

Interested parties can also get through online by sending an request to all the emails mentioned below. The application to proposals will be made available on receipt of payment of non-refundable Rs 11,800/- (Including GST), the accounts details are mentioned below.

Emails Id: office@andhracricket.com, cfo@andhracricket.com, accounts@andhracricket.com

Account Details:
Name : THE GOVERNING COUNCIL
Bank : Axis Bank Ltd., Madhurawada Branch, Visakhapatnam.
Account No.: SB A/c. No. 922010025036835
IFS Code : UTIB0002890

On Verification of the payment, ACA will forward the application to same email ID.

SR. Gopinath Reddy, Secretary, ACA

బీఆర్‌టీఎస్ బాధితులకు మెరుగైన ప్యాకేజీ

- భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హామీ
- అడవివరం నుంచి పాత గోశాల జంక్షన్ వరకు ఉన్న బాధితులతో సమావేశం


ఎమ్మెల్యే, అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

సింహాచలం: పాత గోశాల నుంచి పాత అడవివరం జంక్షన్ వరకు నివసిస్తున్న బీఆర్‌టీఎస్ బాధితులకు ఆమోదయోగ్యమైన ప్యాకేజీ ఇచ్చేందుకు కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రెండు కిలోమీటర్ల మేర ఉన్న పాత గోశాల నుంచి పాత అడవివరం జంక్షన్ వరకు బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం, నష్టపరిహారం విషయం తేల్చక పోవడంతో బాధితులతో సోమవారం అడవివరంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ ఈ మార్గంలో తరచూ తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని, విస్తరణతోనే సమస్యకు పరిష్కారమన్నారు. పరిపాలన రాజధానిగా విశాఖ కాబోతున్న తరుణంలో తప్పనిసరిగా బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ పనులు జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిలో కూడా ఈ సమస్య ఉందన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. బాధితులు కూడా సహకరించాలని కోరారు. జీవీఎంసీ ఏసీపీ శాస్త్రి మాట్లాడుతూ ఇప్పటికే పాత గోశాల జంక్షన్ నుంచి తొలిపావంచా వరకు ఉన్న ఫేస్–1కి సంబంధించి నష్టపరిహారం చెల్లించామని, ఎవరికైనా అందకపోతే రికార్డులు పరిశీలించి న్యాయం చేసేందుకు జీవీఎంసీ కమిషనర్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తొలి పావంచా నుంచి పాత అడవివరం జంక్షన్ వరకు ఉన్న ఫేస్–2లో నష్టపరిహారం విషయంపై బాధితులందరూ తమ ప్రాపర్టీ రికార్డులన్నీ అధికారులకు అందించాలన్నారు. వీలైనంత మంచి ప్యాకేజీ ఇవ్వడానికే కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. చినగదిలి తహసీల్దార్ రమణయ్య మాట్లాడుతూ నష్టపరిహారం కింద అందించే స్థలం సమీపంలో లేకపోవడంతో వేరే మండలంలో ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. దేవస్థానం, అటవీ శాఖకు చెందిన స్థలాలు ప్రత్యామ్నాయంగా ఇవ్వడానికి కుదరదన్నారు. పలువురు బాధితులు సమావేశంలో పలు అంశాలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాధితులందరికీ నాలుగు టీడీఆర్‌లు చొప్పున ఇవ్వాలని, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. పాత గోశాల నుంచి పైడితల్లి ఆలయం వరకు ఇప్పటికే పలువురు బాధితులకు రెండు టీడీఆర్‌లు ఇచ్చారని, వారికి మరో రెండు టీడీఆర్‌లు ఇవ్వాలని కోరారు. ప్రత్యామ్నాయ స్థలాలు తమకు అనువైన ప్రాంతంలో కేటాయించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ పి.వి.నరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, వైఎస్సార్ సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, పార్టీ నాయకుడు ఎర్ర వరహానరసింహం, బాధితులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

అధికారులకు జేసీ కేఎస్ విశ్వనాథన్ ఆదేశం

మహారాణిపేట : పద్మనాభం, భీమిలి మండలాల్లో ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో వెలుగు, సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్లో మొక్కజొన్న కొనుగోలుపై జిల్లా కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ క్రాప్ చేయించి, మొక్కజొన్న అమ్మదలచిన రైతులు రైతు భరోసా కేంద్రా(ఆర్బీకే)ల్లో సంప్రదించి ఈ నెల 12లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఆర్బీకేలో నమోదు చేసుకున్న రైతుల నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయనున్నట్టు వెల్లడించారు. క్వింటాల్ ధర రూ.1962గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తేమ 14 శాతం కంటే తక్కువగా ఉండేలా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి శాంపిల్ తీసుకెళ్లాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గిట్టుబాటు ధర పొందాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, డీఆర్‌డీఏ పీడీ శోభారాణి, జిల్లా సహకార అధికారి మిల్టన్, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ యాసీన్, జిల్లా సివిల్ సప్లై అధికారి సూర్య ప్రకాష్, ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
1) Clerk / Office Asst. : Graduates with Computer Knowledge must Submit Bio-data Prefer Two Wheeler **Age : 25-35 Years.**
2) Office Boy : 10th Class Pass / Fail Submit Application with Testimonials must be Christian Married. Interview on 12th May 2023 at 10am QMB Church.
Contact : President 98482 24932
Quirk Memorial Baptist church New Resapuvanipalem besides Harsha Motors, Visakhapatnam-530013.

'ఉక్కు' కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ చీఫ్ లేబర్ కమిషనర్ ఈ నెల 3న ఇచ్చిన ఆదేశాలతో ఉక్కు యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పెరిగిన వేతనాల ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రోజుకు రూ.616, సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.695, స్కిల్డ్ కార్మికులకు రోజుకు రూ.816 చెల్లించనున్నారు. ఈ పెంపు ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి వర్తించనున్నాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఓవర్ లోడ్ లారీపై జరిమానా

మర్రిపాలెం : అధిక లోడుతో వెళ్తున్న ఓ ట్రాలర్‌కు భారీ మొత్తంలో జరిమానా విధించారు. వివరాలు.. ఆదివారం రాత్రి కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో కంచరపాలెం మెట్టు మీదుగా జ్ఞానాపురం వైపు రాళ్ల లోడుతో పోర్టులోకి వెళ్తున్న ట్రాలర్‌ను పట్టుకున్నట్టు సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. ట్రాలర్‌ను ఆర్‌టీవోకు అప్పగించినట్టు పేర్కొన్నారు. పరిమితికి మించి లోడుతోపాటు, నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం కారణంగా రూ.80,900 జరిమానా విధించినట్టు వెల్లడించారు. లారీ యజమానులు వారి వాహనాలను నిర్దేశించిన లోడ్ పరిమితికి మించి అనుమతిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సమయాల్లోనైనా పోర్టులోనికి లోడింగ్, అన్‌లోడింగ్ నిమిత్తం వెళ్లే వాహనాలను బీఆర్‌టీఎస్ రోడ్డులో అనుమతించేది లేదని, పోర్టుకు వచ్చి, వెళ్లే లారీలు పోర్టు రోడ్డులోనే ప్రయాణించాలని స్పష్టం చేశారు.

ఎల్‌జీ ఘటనపై బ్యాంకాక్‌లో నిరసన


ఉత్తర కొరియా ఎంబసీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పలు దేశాల ప్రతినిధులు

గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఇండస్ట్రియల్ యాక్సిడెంట్స్, ఎన్విరాన్‌మెంట్ విక్టిమ్స్, యాక్టివిటీస్ అంశంపై కాన్ఫరెన్స్ జరిగింది. ఇందులో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, వియత్నాం, లావ్స్, కంబోడియా, మలేసియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, తైవాన్, సౌత్ కొరియా, జపాన్ యునైటెడ్ స్టేట్స్, తదితర దేశాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బ్యాంకాక్‌లోని కొరియా ఎంబసీ కార్యాలయం ఎదుట మూడేళ్ల క్రితం గోపాలపట్నంలోని ఎల్‌జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీకైన ప్రమాద ఘటనను రీక్రియేట్ చేశారు. 'బాధితులకు ఎల్‌జీ తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి.. మానవతా విపత్తులకు ఎల్‌జీ బాధ్యత వహించాలి'' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ.. రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు. భారతదేశానికి చెందిన ఇద్దరు బాధితులు, థాయ్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో కలిసి కొరియన్ ఎంబసీ సిబ్బందికి ఫిర్యాదు లేఖను అందించారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

కూర్మన్నపాలెం(గాజువాక): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని దువ్వాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దువ్వాడ సెక్టార్–1కు చెందిన కె.మణికంఠ, పి.పవన్‌కల్యాణ్, వడ్లపూడికి చెందిన ఎస్.నవీన్, వెదుళ్ల నరవకు చెందిన బి.పవన్‌కుమార్‌లు కూర్మన్నపాలెం ప్రాంతంలో ఆదివారం రాత్రి గంజాయి సేవిస్తుండగా దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వీరికి గంజాయి విక్రయించిన నలుగురిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో రాజీవ్‌నగర్‌కు చెందిన తాటి బైరేంద్రిలాల్(44), పెదగంట్యాడ దరి గొడ్డువానిపాలెంకు చెందిన కండిపల్లి చిన్న(53), పెదగంట్యాడ దుగ్గపువానిపాలెంకు చెందిన ములకలపల్లి సరస్వతి(55) నుంచి 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎన్‌డీపీఎస్‌ఏ యాక్ట్ కింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నాలుగో నిందితుడు నర్సీపట్నానికి చెందిన పంచదార్ల రమణ కోసం గాలిస్తున్నారు.

ఆదిత్య విద్యాసంస్థలకు రెడ్‌క్రాస్ పురస్కారం


సుగుణారెడ్డికి పురస్కారం అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): సేవలకు గుర్తింపుగా ఆదిత్య విద్యాసంస్థలను రెడ్‌క్రాస్ పురస్కారం వరించింది. విజయవాడ రాజ్‌భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.సుగుణారెడ్డికి అందజేశారు. టర్కీ, సిరియాలలో సంభవించిన భూ కంప సమయంలో ఆదిత్య విద్యాసంస్థలు సమకూర్చిన రూ.48 లక్షల విరాళం రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అప్పట్లో అందజేశారు. అత్యధికంగా 2,200 మంది రక్తదానం చేశారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా 13మందికి పురస్కారాలు అందజేయగా కాకినాడ నుంచి ఆదిత్యకు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుగుణారెడ్డిను విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి ఆత్మహత్య

అక్కిరెడ్డిపాలెం: గాజువాక పంతులుగారి మేడ వద్ద ఓ అపార్ట్‌మెంట్‌లో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్‌లో బీఎఫ్ 3 డిపార్ట్‌మెంట్‌లో ఓసీఎంగా పనిచేస్తున్న ఆర్.శ్రీనివాసరావు(51) పంతులుగారి మేడ వద్ద సంపత్ హైట్స్‌లో భార్య అమ్మాజీదేవితో నివాసం ఉంటున్నారు. వీరికి సంజన, స్పందన ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహమైంది. సోమవారం పెద్దమ్మాయి సంజన తన పిల్లలతో ఇంటికి వచ్చింది. శ్రీనివాసరావు మూడేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఇద్దరు కుమార్తెలకు వివాహాల కోసం చేసిన అప్పుల కారణంగా ఒత్తిళ్లకు గురవుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం శ్రీనివాసరావు మధ్యాహ్నం భోజనం చేసి తన బెడ్ రూంలోకి వెళ్లిపోయాడు. సాయంత్రం తలుపులు తెరిచి చూడగా ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. గాజువాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్న వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుని భార్య అమ్మాజీ దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక సీఐ ఎల్.భాస్కరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విధుల్లోకి వెళ్లి.. అంతలోనే అనంతలోకాలకు..

- సొసైటీ కార్మికుడి మృతి
- ఎల్‌పీజీ బోటలింగ్ ప్లాంట్‌లో ఘటన



భర్త మృతదేహాన్ని ఒడిలో పెట్టుకుని రోదిస్తున్న భార్య ఆశారాణి (ఇన్‌సెట్) శ్రీధర్(ఫైల్)

మల్కాపురం(విశాఖ పశ్చిమ): అంత వరకు భార్య, పిల్లలతో సరదాగా గడిపాడు. కబుర్లు చెప్పాడు. వేసవి సెలవులు కదా అని బయట ఎండలో తిరగొద్దని, అమ్మ చెప్పినట్టు వినాలని తన ఇద్దరి పిల్లలకు హితబోధ చేశాడు. బైబై చెబుతూ విధులకు వెళ్లిపోయాడు. అప్పటికి ఆయనకు తెలియదు ఇవే తన చివరి మాటలవుతాయని. జీవీఎంసీ 60వ వార్డు పవనపుత్ర కాలనీకి చెందిన పల్లా శ్రీధర్(45) హెచ్‌పీ ఎల్‌పీజీ(గ్యాస్ కంపెనీ) బోటలింగ్ ప్లాంట్‌లో పదిహేనేళ్లుగా సొసైటీ కార్మికుడిగా పని చేస్తున్నారు. సోమవారం ఉదయం విధులకు వెళ్లారు. ఓ లారీకి కార్మికులతో కలిసి లోడింగ్ కూడా చేశారు. 7 గంటల సమయంలో నడుస్తూ అక్కడ కుర్చీలో కూర్చొని ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో అక్కడ పని చేస్తున్న తోటి కార్మికులు విషయాన్ని అధికారులకు చెప్పారు. విధులకు వెళ్లిన గంట సమయానికి శ్రీధర్ అపస్మారక స్థితిలో ఉన్నాడని ఫోన్ రావడంతో కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి వచ్చి రోదించారు. వెంటనే ఓ వాహనంలో శ్రీధర్‌ను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు.. శ్రీధర్ అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. దీంతో మృతదేహాన్ని అదే వాహనంలో ప్లాంట్ వద్దకు తీసుకొచ్చి కార్మికులు, మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వచ్చి మృతుడి భార్య ఆశరాణిని ఓదార్చారు. ఘటనకు సంబంధించి అధికారులతో మాట్లాడారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, పలు ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు బద్రినాథ్, భోగవల్లి నాగభూషణం, సక్క లక్ష్మణరావు, ఎల్‌పీజీ లోడింగ్, అన్ లోడింగ్ కార్మికుల గౌరవాధ్యక్షుడు పృథ్వీరాజ్, లక్ష్మణమూర్తి, నర్సింగ్‌యాదవ్ తదితరులు పరిహారంపై యాజమాన్యంతో చర్చలు జరిపారు. మృతుడి కుటుంబానికి రూ.14 లక్షల పరిహారం, భార్య ఆశరాణికి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధి, ఇతర అలవెన్స్‌లు ఇస్తామని యాజమాన్యం అంగీకరించింది. అలాగే ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిదుల నుంచి శ్రీధర్ కుటుంబానికి రూ.2 లక్షలు అందిస్తానని ప్రకటించి, తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. మృతుడికి 11 ఏళ్ల కుమారుడు, 8 ఏళ్ల కుమార్తె ఉన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ లూథర్‌బాబు తెలిపారు. చర్చలు సానుకూలంగా ముగియడంతో మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థ కీలకం

- కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్
- ఘనంగా నర్సింగ్ వీక్ సెలబ్రేషన్స్

ఏయూ క్యాంపస్: వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థ ఎంతో కీలకమని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏపీ ఎన్‌ఐఎంఏ) ఆధ్వర్యంలో ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ నర్సెస్ వీక్ సెలబ్రేషన్స్‌ను ఆయన సోమవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. అనంతరం అశోక్‌కుమార్ మాట్లాడుతూ రోగికి స్వస్థత చేకూర్చడంలో వైద్యులతో సమానంగా నర్సింగ్ సిబ్బంది సేవలు అందిస్తారన్నారు. కోవిడ్ విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యంగా సేవలు అందించి నర్సింగ్ సిబ్బంది అందరి మనస్సులు గెలుచుకున్నారని కొనియాడారు. సాయంత్రం నిర్వహించిన తొలిరోజు ముగింపు వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.వల్లి మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థినులకు గానం, వక్తృత్వ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌ఐఎంఏ విశాఖ అధ్యక్షురాలు డాక్టర్ సునీతరెడ్డి, కార్యదర్శి పి.సునీల్, కోశాధికారి లక్ష్మి నరసింహం, కార్యక్రమ కన్వీనర్ ఎం.ప్రీతం లూక్ పాల్గొన్నారు.

విశాఖలో ఎల్‌ఐసీ ఏవోఐ అఖిల భారత మహాసభలు

డాబాగార్డెన్స్: సేవ్ ఎల్‌ఐసీ–ప్రొటెక్ట్ ఏజెంట్స్ నినాదంతో నిరంతరం పోరాడుతున్న ఎల్‌ఐసీ ఏవోఐ(ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా) విశాఖలో అఖిల భారత మహాసభలు నిర్వహించనుంది. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా జరిగే ఈ మహాసభలకు సంబంధించి సోమవారం సీఐటీయూ కార్యాలయంలో రిసెప్షన్ కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఎల్‌ఐసీ ఏవోఐ జోనల్ ప్రధాన కార్యదర్శి పీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఎంతో పటిష్టంగా ఉన్న ఎల్‌ఐసీని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధానాలు అవలంబిస్తోందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా పోరాటం చేస్తున్న కార్మిక సంఘాలకు సంఘీభావం తెలియజేస్తూ.. ఆ పోరాటంలో ఎల్‌ఐసీ ఏవోఐ కూడా పాల్గొంటుందని తెలిపారు. ఈ నెల 21న సౌత్ సెంట్రల్ జోన్ 5వ మహాసభ, 22, 23 తేదీల్లో 6వ అఖిల భారత మహాసభ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 22న వేలాది మంది ఎల్‌ఐసీ ఏజెంట్లు, ఉద్యోగులు, పాలసీదారులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభను కేరళ మాజీ ఆర్థిక మంత్రి తోమస్ ఐశాక్ ప్రారంభించనున్నారని, ఎల్‌ఐసీ ఏవోఐ అఖిల భారత అధ్యక్షుడు బాసుదేవ్ ఆచార్య, మాజీ ఎంపీ డాక్టర్ ఎ.సంపత్ పాల్గొని ప్రసంగించనున్నారని చెప్పారు. ఆలిండియా మహాసభ డెలిగేట్స్ మీటింగ్‌ను సీఐటీయూ నేషనల్ సెక్రటరీ కేఎస్ ఉమేష్ ప్రారంభించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి.కోటేశ్వరరావు, జి.రవికిషోర్, సిటూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, ఎం.నాగరాజు, ఎస్ఆర్ ఠాగూర్, కె.ఆంజనేయులు, బి.రామకృష్ణ, బి.రాజు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో పెనుముప్పు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ వర్మ తదితరులు

అగనంపూడి (గాజువాక) : మాదక ద్రవ్యాలు జీవిత గమ్యాన్ని మార్చేస్తాయని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సీఎం త్రివిక్రమవర్మ అన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వారి జీవితాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని హెచ్చరించారు. మంచి వారితోనే స్నేహం చేయాలన్నారు. ప్రభుత్వం మాదక ద్రవ్యాలు నిరోధించడానికి చేస్తున్న ప్రయత్నాలకు విద్యార్థులు, సంస్థలు సహకారం అందించాలన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఆనంద్ రెడ్డి, సైకియాట్రిస్టులు ఎంవీఆర్ రాజు, రామిరెడ్డి, ద్రోణా కన్సల్టెన్స్ సీఈవో సురేష్ బేతా, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు, సీఈవో శ్రీకాంత్, ప్రిన్సిపాల్ జె.సుధాకర్, డీన్‌లు బి.ప్రసాద్, బి.సతీష్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు వియ్యంకుడు మృతి

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వియ్యంకుడు విష్ణురావు (78) సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హార్బర్ పార్క్ రోడ్డులో ఉంటున్న ఆయన నివాసానికి వెంకయ్యనాయుడు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దేవదాయ శాఖ భూమి స్వాధీనం


భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఏసీ శిరీషా, తదితరులు

ఆనందపురం(భీమిలి): మండలంలోని పాలవలసలో ఉన్న గుడిలోవ దేవస్థానం భూములను కొంత మంది ఆక్రమించడానికి చేస్తున్న ప్రయత్నాలను దేవదాయ శాఖ అధికారులు అడ్డుకున్నారు. సుమారు రూ.30 కోట్లు విలువ చేసే భూమిని స్వాధీనం చేసుకుని సోమవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పాలవలసలో సర్వే నంబర్లు 55/1, 55/3లలో 10 ఎకరాల మెట్టు భూమి గుడిలోవలోని రంగనాథస్వామి దేవస్థానానికి చెందినది. ఈ మేరకు దేవస్థానం రికార్డుల్లో నమోదై ఉంది. అయితే రెవెన్యూ రికార్డుల్లో గ్రామ దేవత భూమిగా నమోదై ఉంది. ఈ క్రమంలో కొంత మంది ఈ భూమిని ఆక్రమించి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీషా, దేవస్థానం ఈవో నానాజీ, తదితరులు భూమి వద్దకు వెళ్లి పరిశీలించగా.. ఆక్రమణదారులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కొంత సేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు పోలీసు బందోబస్తు మధ్య అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారు. భూమిలోకి ఇతరులెవ్వరూ ప్రవేశించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదైన అంశాలను సరి చేయడానికి రెవెన్యూ అధికారులతో చర్చించనున్నట్టు ఏసీ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ కోరాడ గిరిరాజు, తనిఖీ అధికారి బి.వసంతకుమార్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE
■ **Kapuluppada Beach Road,** Nr. Blue Marino Villas 1800, 1200, 700 & 200 Sqds. VUDA Plots & Bheemili, Nidigattu 530 Sqds sale. Ph : 88229 09999 [V- 2768]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

HEALTH CARE
■ Green Therapy అనే నేచురల్ పద్ధతి ద్వారా వాపులు, తిమ్మిర్లు, గడ్డలు, మెడనొప్పి, డిస్క్ సమస్యలు, మోకాళ్ళ అరుగుదల, బి.పి, పక్షవాతం, షుగర్ కేవలం 3 రోజుల్లో మార్పు. మీ ఇంటివద్దనే చేయబడును. ఫోన్: 73962 06006, 93962 06006 [V-776933]

Wanted

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్స్ మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7815811791 [G-786242]

■ మా కంపెనీ నందు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌తో మెటీరియల్ వర్క్ చేయగల స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. 8341371684 [G-786221]

■ **Wanted Experience Staff Male** or Female to work in Medical Shop at Gajuwaka. Ph : 75692 85029 [V-6513]

CHANGE OF NAME
I, **GAYATRI DEVI KELLA,** W/o. srinivasarao Kella, D. No : 53-40-7, KRM Colony, Near Sivalayam, Maddilapalem, Visakhapatnam - 530013. have Changed My Name from **GAYATRI KELLA** (Old Name) to **GAYATRI DEVI KELLA** (New Name), hence after all my documents and correspondence will continue with my new name **GAYATRI DEVI KELLA**

CHANGE OF NAME
I, **P.T.N.V.RATNAM** (old name) D/o. Siva Rao, W/o. MALLA SURESH KUMAR residing at D.No.32-10-23/13, Flat No.S-2, Sri Balaji Enclave, Venkateswara Colony, Sheela Nagar, Visakhapatnam-530012, AP, have changed my name from **P.T.N.V. RATNAM** (old name) to **MALLA TULASI** (new name). Henceforth I will be called as **MALLA TULASI** (new name) for all purposes.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీమేల్ టెలీకాలర్స్ (Exp/Fresh) మరియు అనుభవంగల మార్కెటింగ్ స్టాఫ్ వెంటనే కావలెను. ఫోన్: 76749 85619 [V- 1864]

■ ఆఫీసు బాయ్ కావలెను (18 సం॥ల నుండి 30 సంవత్సరాలు లోపు) VIP రోడ్, ఆశీల్ మెట్ట వద్ద గల ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు. ఫోన్: 98497 98562 [V- 36471]

■ మధురవాడ, రుషికొండ ఏరియాలో పనిచేయుటకు Male సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం : 13,500/-, 12 గం॥ డ్యూటి, 10th పాస్. ఫోన్: 63033 64553, 88970 35763 [V- 6506]

■ సిరిపురం ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 12 గం॥లు, శాలరీ 14 వేలు. P.F, ESI కలదు. ఫోన్ : 98499 59220, 83280 38452 [V-1871]

■ విశాఖపట్నం కాంప్లెక్స్ ఏరియాలో పని చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 15,500/-, 12 గం॥ డ్యూటి, 10th పాస్. ఫోన్: 63033 64553, 88970 35763 [V- 6505]

■ **Wanted Spoken English** Faculty & Software Trainer for Datapro, Gajuwaka Branch, Good Salary. Ph : 99596 17457 [V- 4330]

■ **Wanted Security Guards Law** College. 12 Hr. duty, Sal : 14,000/-, Near M.V.V.Apartments Double Road. Ph : 98667 11259, 73869 11259 [V- 776856]

■ విశాఖపట్నంలో ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ వర్కర్స్ కావలెను. నో క్వాలిఫికేషన్. సంప్ర॥ 8341024265, 8801055445 [G-786253]

■ విజయవాడలో కొత్తగా ప్రారంభం కానున్న కంపెనీలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. Q: 10th to డిగ్రీ. P.F. వ: 28 సం॥లోపు. ఎటువంటి ఫీజులు లేవు. శిక్షణలో 9000 to 12000, రూం+భోజనం ఫ్రీ సంప్ర: Office No. 9949554873 [W-6962]

CHANGE OF NAME
I, **SHAIK AKBAR,** S/o. Shaik Baji, D.No-31-36-226, Mig-1-180, Rajeev Nagar, Kurmannapalem, Vadlapudi Post, Pincode - 530046. Have Changed My Wife name from **SHAIK MUNNISHA** (Old Name) to **SHAIK SAIDABEBE** (New Name), hence after all my documents and correspondence will continue with my wife name **SHAIK SAIDABEBE**

PASSPORT MISSING
I **Pentakota Sai Teja** S/o. P. Govinda, I have my passport **(No.:S5305393)** The said original Passport was lost by me while I was travelling on Bike from Visakhapatnam to Pendurthi. If any body find it, please Contact. **7981173555**

డాక్యుమెంట్ పోయినది
Document No. 858/1997 వడ్లపూడి నుంచి గాజువాక వెళుతుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల తగిన బహుమతి ఇవ్వబడును.
76618 24439

■ ప్రకాశం జిల్లా, ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. Q: 10th - MBA. జీతం + కమీషన్, భోజనం + ఫ్రీ రూమ్‌కలదు. ✆ 63046 42825, 77807 51944 [O-787138]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్, Age : 45 to 53, 26 Days. ప్రదేశం : సీతంధార, పెద వాల్తేరు (నైట్‌కి) మధురవాడ ✆ 89857 49622 [B-123]

■ ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో పనిచేయుటకు బాయ్స్&లేడీస్ సూపర్‌వైజర్స్, ఫీల్డ్‌ఆఫీసర్స్, హెల్పర్స్ కావలెను. At Siripuram, జీ: 15K -25K ఫోన్: 7995444426, 9989806121. [HA-10772]

■ **Paramount Med Requires** M/F for Call Center, Packing and DSeliveries Ph: 8333905214 [HA-1157]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం